




# నవభూమి హైదరాబాద్

16 ఫిబ్రవరి,2025 ఆదివారం పేజీలు:10

www.epaper.navabhoomi.in


## ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

- ప్రభుత్వ భూముల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టండి
- లఘు చిత్రాలకు ప్రజా ప్రభుత్వం ప్రోత్సాహం
- శాట్ లైట్ టౌన్ షిప్ నిర్మాణాలపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలి
- ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి ఇండ్ల నిర్మాణంతో
- మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారం
- ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలి
- బడ్జెట్ సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి–** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేనటువంటి ఉమ్మడి మహబూబ్నగర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హౌజింగ్ అధికారులకు సూచించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవిన్యూ, హౌసింగ్, ఐ%ఉ%పిఆర్ ఉన్నత అధికారులతో 2025–26 బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లతో కలిసి సమీక్షించారు. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ఈ ఏడు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల చొప్పున బడ్జెట్‌లో నిధులు కేటాయించిందన్నారు. ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారంటీల అమలులో భాగమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమన్నారు. వివాదాల కారణంగా కోర్టు కేసుల్లో ఉన్న ప్రభుత్వ భూములు సాధించుకోవడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిపి, ఏజీపీలతో ప్రభుత్వ భూవివాద కేసులకు సంబంధించి నిరంతరం మానిటరింగ్ చేయాలన్నారు. కోట్ల రూపాయల విలువైన భూములు ప్రభుత్వానికి దక్కే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. సినిమా కళాకారులను ప్రోత్సహించడంతో పాటు సమాజ వికాసానికి దోహదపడే విధంగా లఘు చిత్రాలను తీసుకురావడానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఆలోచనలను, ప్రభుత్వ పథకాలను లఘు చిత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్ర రాజధాని హైదరబాద్ మహానగరం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆవుటర్, రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ పేద, మధ్యతరగతి ప్రజల కోసం శాట్ లైట్ టౌన్ షిప్ నిర్మాణాలపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలన్నారు. హైదరాబాద్ మహానగరంలో మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయడానికి ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి ఇండ్ల నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి, కావాల్సిన భూమి కొరకు రెవెన్యూ శాఖకు ప్రతిపాదనలు పంపించి భూమిని సేకరించుకోవాలన్నారు. గత ప్రభుత్వాలు ఎస్ఆర్ నగర్, బర్కత్‌పుర, కూకట్‌పల్లి, ఈసిఐఎల్ లాంటి ప్రాంతాల్లో హౌజింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి పేరిట ఇండ్ల నిర్మాణాలు చేయడం వల్ల ఎంతో మంది మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల నెరవేరిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిజిటల్ భూ సర్వేకు సంబంధించి ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాల జాబితాను సేకరించి, ప్రతి నెల అద్దె చెల్లించడానికి ఆర్థిక శాఖలో ప్రత్యేకంగా ఒక సెక్షన్ ను ఏర్పాటు చేయాలన్నారు. కాలుష్యం లేనటువంటి గ్రీన్ ఎనర్జీని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల భవనాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సంపద సృష్టించి ఆ సంపదను ఈ రాష్ట్ర ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు ప్రత్యామ్నాయ వనరులను సమీకరించడంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, రెవిన్యూ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ ఎండి గౌతమ్. ఐ%ఉ%పిఆర్ కమిషనర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన సంక్షేమ శాఖ

# ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు

- సంత్ శ్రీ సేవాలాల్ జయంతి రాష్ట్రస్థాయి ఉత్సవాలు
- హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో సేవాలాల్ బంజారా భవన్లో ఘనంగా నిర్వహణ

4

## బిల్డర్స్ గ్రీన్ తెలంగాణ

# సమ్మిట్ సమావేశం

- హైదరాబాద్ నోవాటెల్‌లో జరిగిన బిల్డర్స్ గ్రీన్ తెలంగాణ సమ్మిట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రసంగం

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి–** రాష్ట్రంలో బిల్డర్స్ కు సంపూర్ణ సహకారం బిల్డర్స్ కు స్వర్గధామం హైదరాబాద్ హైదరాబాదును గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధాన నిర్ణయాలు తీసుకున్నాం ఆదాయం కంటే హైదరాబాద్ నగర ప్రజల ఆరోగ్యమే మాకు ప్రధానం హైదరాబాదులో డీజిల్ వాహనాలను దశలవారీగా ఎలక్ట్రికల్ వాహనాలుగా మారుస్తాం ప్రపంచ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ.. ఆ ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్ణయాలు మూసి పునర్జీవనానికి ముందుకు పోతాం.. ఆధునిక దేశాల బాటలో తెలంగాణను నడిపిస్తాం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేవలం హైదరాబాద్ అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించాము బిల్డర్స్, డెవలపర్స్ ను రాష్ట్ర ప్రభుత్వం గౌరవప్రదమైన పౌరులుగా చూస్తుంది, వారు సంపద సృష్టికర్తలు, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు వారికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం నోవాటేలో జరిగిన తెలంగాణ బిల్డర్స్ గ్రీన్ సమ్మిట్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బిల్డర్స్ కు ఎలాంటి ఇబ్బందులు లేని కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది, ఎవరైనా తప్పుడు ప్రచారాలు చేసి బిల్డర్స్, డెవలపర్స్ ను ఇబ్బంది పెట్టే పని చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే వ్యక్తులుగా బిల్డర్ కు సంపూర్ణ సహకారం అందిస్తాం, బిల్డర్స్కు హైదరాబాద్ స్వర్గధామం లాంటిదని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఒక యువ రాష్ట్రం, ప్రపంచ పటంలో రైజింగ్ గా కనిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు. నెట్ జీరో సిటీ ఒప్పందం చేసుకొని హైదరాబాద్ ప్రపంచానికి ఒక సందేశం ఇస్తుంది అన్నారు. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందని ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటున్నట్టు తెలిపారు. హైదరాబాదును గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధాన నిర్ణయాలు తీసుకుంటున్నామని, ఢిల్లీ ప్రజలు స్థానికంగా ఉండేందుకు ఇబ్బందులు పడుతున్నారు ఒక సీజన్లో అక్కడి నుంచి పౌరులు వలస వెళ్లి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.. ఆ దుస్థితి హైదరాబాద్ కు రాకుండా ఉండేందుకు పలు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని డీజిల్ వాహనాలను దశలవారీ ఎలక్ట్రికల్ వాహనాలుగా



మారుస్తున్నట్టు తెలిపారు. ఎలక్ట్రికల్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన ఆదాయాన్ని కోల్పోయి రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించేందుకు కూడా వెనుకాడ లేదని తెలిపారు. కాలుష్య రహిత నగరంగా హైదరాబాదును తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆదాయం కంటే హైదరాబాద్ నగర ప్రజల ఆరోగ్యమే మాకు ప్రధానం అన్నారు. ఫోర్త్ సిటీ హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ. ప్రపంచ కేంద్రంగా ఫోర్త్ సిటీని తీర్చి దిద్దుతాం అన్నారు. నెట్ జీరో సిటీ నిర్మాణంలో భాగంగా ఈ ప్రాంతంలో భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయాలు తీసుకుందని వివరించారు. మూసి పునర్జీవనం రాష్ట్ర చరిత్రలో ఒక మైలు రాయి, దశాబ్ద కాలంగా కాలుష్య కాసారంతో ప్రజలు జీవించడానికి ఇబ్బంది పడుతున్నారు.. ఈ నదిలో పరిశుభ్రమైన నీరు పారించి.. మూసి హైదరాబాద్కు ఒక వరంలా మారుస్తాము, హైదరాబాదును అద్భుత నగరంగా తీర్చిదిద్దుదాం అన్నారు. ఈ క్రమంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎంత ఖర్చు అయినా ముందుకు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. హైదరాబాద్ చుట్టుపక్కల పెట్టుబడులకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు దావోస్లో పర్యటించి 1.80 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించారని వివరించారు. 2029–30 కి 20,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా కొత్త విద్యుత్ పాలసీలో స్పష్టం చేశామని, 35 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు పోతున్నట్టు తెలిపారు. ఆధునిక దేశాల బాటలో తెలంగాణను నడిపించేందుకు కేవలం అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాదు నగరానికి ఒక ఏడాదిలో పదివేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిర్ణయం హైదరాబాదును ఉన్నత స్థానానికి తీసుకువెళ్లిందని తెలిపారు

# వైభవంగా శ్రీశ్రీశ్రీ త్రిమూర్తి స్వరూప గురుదత్త స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 15, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజక వర్గం భరత్ నగర్ కాలనీ లోని శ్రీ హరి హరక్షేత్రంలో శనివారం శ్రీశ్రీశ్రీ త్రిమూర్తి స్వరూప గురుదత్త స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పి నాగిరెడ్డి, నాగరాజు, కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఎన్. నాగేంద్రబాబు, కొల్లా శంకర్, పండుగ సూర్య, పోలే బోయిన శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, రాము, సుదర్శన్, మురళీ, ప్రసాద్, కిరణ్, జనార్ధన్, భీమరాజు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన బండి రమేష్, గొట్టెముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 15, (నవభూమి ప్రతినిధి) :** శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్, రాఘవేంద్ర సొసైటీలో శంకర్ నాయక్, వీరన్న నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు లు హాజరై నివాళులు అర్పించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ అజ్ఞానంలో వున్న ని తోటి బంజారాల విజ్ఞానం, అడవిలో పరిమలించిన మానవత్వపు పువ్వు, కన్నీళ్లు తుడిచేందుకు బంజారాల తోబుట్టువు శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరన్న నాయక్, శంకర్ నాయక్, ప్రకాష్, లక్ష్మయ్య, సంధ్య, శివ చౌదరి, రమణ, పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

**ములకలపల్లి ఫిబ్రవరి 15 నవభూమి:** ములకలపల్లి మండల పరిధిలో పాములేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను వాగు వద్ద స్వాధీన పరచుకుని ములకలపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి, స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ రెండు ట్రాక్టర్ల పై కేసు నమోదు చేయడం జరిగినది

# శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడు

### ■ జెఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్ నాయక్





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 15, (నవభూమి ప్రతినిధి) :** సంత్ శ్రీ సేవాలాల్ కేవలం బంజారాలకే కాదు హిందూ ధర్మాన్ని ఆచరిస్తూ జీవిస్తున్న అందరికీ ఆదర్శప్రాయమని జెఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్ నాయక్ అన్నారు. శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా జేఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో శనివారం జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం, జేఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో జెఎన్టీయూ క్యాంటీన్ వద్ద శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శోభాయాత్ర, భోగ్ బండార్, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎన్టీయు ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్ నాయక్ మాట్లాడుతూ బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలన్నారు. బంజారాల ఆచార వ్యవహారాలను కాపాడుతూ సనాతన ధర్మాన్ని పరిరక్షించే బాధ్యతను నాడు సంత్ సేవాలాల్ తీసుకున్న కారణంగానే ఈరోజు వరకు బంజారా జాతి లోపల ఎటువంటి కన్వర్షన్స్ మత మార్పిడులు జరగకుండా ఉన్నాయని అన్నారు. జేఎన్టీయూ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సైదా నాయక్ మాట్లాడుతూ నేటి బంజారా విద్యార్థులు అందరూ కూడా, బంజారా సమాజం అంతా కూడా సంత్ సేవాలాల్ సాధనకై కృషి చేయాలని తెలిపారు. జేఎన్టీయూ సంత్ సేవాలాల్ జయంతిని ఇంత ఘనంగా నిర్వహించిన జేఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ టీమ్ ని అభినందించారు. మొదటిసారిగా జె ఎన్ టీ యు చరిత్రలో సేవాలాల్ జయంతినీ జయంతి రోజున ఇంత ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించి, మమ్మల్ని భాగస్వామ్యం చేసినందుకు అభినందనలు తెలిపారు. బంజారా విద్యార్థులు అంతా బంజారా సమాజం అంతా, సంత్ సేవాలాల్ కలలుగన్న సమ సమాజం కొరకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆంజనేయ ప్రసాద్, మెకానికల్ విభాగాధిపతి రాంజీ, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స సమ్మిలాల్, కాంట్రాక్ట్ అధ్యాపకులు సురేష్ నాయక్, బాలకృష్ణ,శివకుమార్, శివారెడ్డి విద్యార్థులు సాగర్ నాయక్, దుర్గాప్రసాద్, నితిన్, గగన్ కౌశిక్, తనూజ్, చందు, జైరాం, విశాల్, సుజయ్,సంగెం సిరి, ప్రసన్న, లయ, వర్ష తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలు, బ్యాంకుల పదవి కాలం పొడిగింపు హర్షణీయం

### ■ ప్రభుత్వ సలహాదారు, ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసిన పాలకవర్గాలు







**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 15 (నవభూమి ప్రతినిధి):** సహకార సంఘాలు, బ్యాంకుల పదవి కాలం పొడిగింపు పట్ల తెలంగాణ కో ఆపరేటివ్ ఏక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యలు హర్షం వ్యక్తం చేశారు. సహకార సంఘాలు, కో ఆపరేటివ్ బ్యాంకుల పదవి కాలం ఆరు నెలలు పెంచడంతో ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ లను డీసీసీబీ చైర్మన్ లు, టీజీకాబ్ పాలకవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీజీకాబ్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యలు మాట్లాడుతూ సహకార సంఘాలు, కోఆపరేటివ్ బ్యాంకుల పాలకవర్గాల పదవీకాలం పొడిగింపు వల్ల మరింత కాలం రైతులకు సేవ చేసేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వానికి విన్నవించిన వెంటనే స్పందించి పదవి కాలం పొడగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ డీసీసీబీల చైర్మన్ లు రమేష్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బోజా రెడ్డి, వేంకటేశ్వర రావు పాల్గొన్నారు

# పార్కులో మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి

### ■ వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 15, (నవభూమి ప్రతినిధి) :** పార్కులో మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ లో గల పటేల్ కుంట పార్క్ లో జరిగే అభివృద్ధి పనులలో భాగంగా శనివారం పార్క్ లో నీటి వసతులు సంబంధించి బోర్ వేస్తున్న పనులను సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సభ్యులుతో కలిసి డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ వీలైనంత త్వరలో పనులను పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పడిగేశ్వరరావు, చెన్నారావు, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఆల్విన్ కాలనీ డివిజన్‌లో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్ గౌడ్





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 15, (నవభూమి ప్రతినిధి) :** బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఆల్విన్ కాలనీ బంజారాల సంఘం సభ్యులు అందరు కలిసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హజరై సేవాలాల్ మహారాజ్ విగ్రహం వద్ద వారికి నివాళుఅర్పించారు. ఈ సందర్భంగా జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్, బంజారా సంఘం సభ్యులు సంగమేష్, ప్రేమ్ చంద్ రెడ్డి, లోకేష్ రెడ్డి, బాబ్జి, మహిళలు, కాలనివాసులు, యువకులు, టీం పట్వార్ పాల్గొన్నారు

# అల్వాల్ సిఐ రాహుల్ దేవ్‌ను అభినందించిన సురేందర్‌రెడ్డి




**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి ,ఫిబ్రవరి 15 :** ఆల్వాల్సి సి ఐ రాహుల్ దేవ్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి  సురేందర్ రెడ్డి ప్రతినిధి బృందం  అభినందించారు . శనివారం వారు మర్యాదపూర్వకంగా కలిసి జాతీయ ఉత్తమ పోలీస్ అవార్డు పొందినందుకు శాలువులతో సత్కరించి శు భాభివందనములు తెలిపారు

# నీలోఫర్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవికుమార్‌ను ఘనంగా సత్కరించారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15,** నవభూమి ప్రతినిధి- టీఎన్జీవో నీలోఫర్ యూనిట్ సభ్యులు శనివారం నాడు నీలోఫర్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవికుమార్ ను ఘనంగా సత్కరించారు ఎస్ గోపాలకృష్ణ ఉపాధ్యక్షులుగా జి శ్రీనివాస్ కార్యదర్శిగా ఈ జె సో ఎల్ సంయుక్త కార్యదర్శిగా జి జనార్దన్ రెడ్డి కోశాధికారిగా కె జగన్మోహన్ రెడ్డి కార్యనిర్వాహ కార్యదర్శిగా ఐ సరిత కార్యవర్గ సభ్యులుగా నాగరాజు మొహమ్మద్ అబ్దుల్ అజీజ్ ఇర్ఫాన్  ఘనంగా సత్కరించారు

### బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు

# సేవాలాల్ మహారాజ్ అవతరణ

- కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి
- హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రమ్య గ్రౌండ్స్‌లో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు
- సేవాలాల్ మహారాజ్ బంజారా జాతికే కాకుండా యావత్తు ఇతర కులాలకు ఆదర్శ మూర్తిగా నిలిచారు






**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 15, (నవభూమి ప్రతినిధి) :** బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతిని పురస్కరించుకొని శనివారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రమ్య గ్రౌండ్స్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఆదర్శప్రాయుడని అన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శ మూర్తిగా నిలిచారన్నారు. సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి సంజీవరావు, మేకల మైకల్, రేష్మ, ఏం సి మెంబర్ పనింద్ర, గిరిజన సంఘ నాయకులు రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ్ నాయక్, ధర్మ నాయక్, జిల్లా నాయకులు చిరంజీవి, శివ నాయక్, భాష, శివ, శ్రీను, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, నితిన్ గౌడ్, నజీర్ బాయ్, అక్బర్, గిరి నాయుడు, గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

### సంత్ సేవాలాల్ మహరాజ్‌కి నివాళులర్పించిన

# టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 15, (నవభూమి ప్రతినిధి) :** సమాజం అభివృద్ధి చెందాలంటే కష్టపడి పని చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి సందర్భంగా రాఘవేంద్ర నగర్ లో సేవాలాల్ జయంతి ఉత్సవంలో ఆయన పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింస సిద్ధాంతానికి పునాదులు వేసిన ఆదర్శమూర్తి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. ప్రతి బంజారాలు జగదాంబ మాతను ఎలాంటి ప్రతి ఫలమూ ఆశించకుండా పూజించాలనీ, మత్తు, దూమ పానాలు శాపాలు వంటివని అయన బోధించారన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల కోసం చేసిన ఉద్యమాలలో ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం వంటివి చేసారన్నారు. సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత్ లోని దాదాపు 11 కోట్ల మంది బంజారాలకు ఆరాధ్య దైవంగా నిలిచారన్నారు. సంచార జాతివారైన వీరు రజాకార్లతో పోరాడారని, నవాబులు వారి ధైర్య సాహసాలకు మెచ్చి భూములను ఇనాములుగా ఇచ్చారని చరిత్ర చెబుతుందన్నారు. లక్ష్య సాధనకు నిరంతరం ప్రయత్నించాలని సందేశం ఇచ్చారన్నారు. సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీక అని, సేవాలాల్ మహారాజ్ ప్రవచనాలు కేవలం బంజారా సమాజానికే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలిచాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, కైలా, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్ జేవియర్ కాన్వెంట్ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన






**అల్వాల్, నవభూమి ప్రతినిధి , ఫిబ్రవరి 15 :** సెయింట్ జేవియర్ కాన్వెంట్ హై స్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. కరస్పాండెంట్ మాధవి రెడ్డి, ప్రిన్సిపల్ మేరీ సలూజ ఇంచార్జ్ సువర్ణ, వీణ, లక్ష్మీ పాల్గొన్నారు. స్థానిక బి ఆర్ఎస్ నాయకులు యాదగిరి గౌడ్ ,ప్రేమ్ కుమార్, సాజిద్ భాస్కర్ పాల్గొన్నారు. పిల్లల వైజ్ఞానిక ప్రదర్శన చూపరులను ఆకట్టుకున్నది. వారి నైపుణ్యతను వెలికి తీసి ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకున్నాయి. అధిక సంఖ్యలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొని ప్రదర్శనను వీక్షించారు. మహా బోధి విద్యార్థులు కూడా సందర్శించారు

## ఘనంగా శ్రీశ్రీశ్రీ గురు దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### ముఖ్య అతిధులుగా హరివర్ధన్ రెడ్డి, కూకట్‌పల్లి బండి రమేష్, సత్యం శ్రీరంగం, గొట్టుముక్కల వెంకటేశ్వరావు





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 15, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్, భరత్ నగర్ కాలనీ లోని శ్రీ హరిహర క్షేత్రం ఆలయ ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ గురు దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చైర్మన్ పి. నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ లు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుష్పారెడ్డి, సత్యం శ్రీరంగం, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, లక్ష్మయ్య, సాదు ప్రతాప్ రెడ్డి, తూము మనోజ్, శివ చౌదరి, కృష్ణ రాజపుట్ తదితరులు పాల్గొన్నారు

## సింధును ఘనంగా సన్మానించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:** 38వ జాతీయ క్రీడా పోటీలలో భాగంగా ఫిబ్రవరి 9న ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో జరిగిన 4ల100 రిలే అథ్లెటిక్ విభాగంలో జిల్లాకు చెందిన మాలోతు సింధు కాంస్య పతకం సాధించిన సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారుల్లో ఇమిడి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వెలికితీయాలని అన్నారు. జాతీయస్థాయిలో జిల్లా క్రీడలకు గుర్తింపు తెచ్చిన ఇందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేసి 25000/- చెక్కును అందజేశారు. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించడానికి ప్రోత్సహించిన మాలోత్ సింధు కోచ్ నరేష్, తండ్రి మాలోతు లక్ష్మణ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు

# గిరిజన సంక్షేమ శాఖ ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు

- సంత్ శ్రీ సేవాలాల్ జయంతి రాష్ట్రస్థాయిఉత్సవాలు
- హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న సేవాలాల్ బంజారా భవన్లో ఘనంగా నిర్వహణ

**హైదరాబాద్ , ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి-** ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన భోగ్ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క పాల్గొని భోగ కుండ్ లో నెయ్యి, పవిత్ర ద్రవ్యాలు సమర్పించి, సేవాలాల్ విగ్రహానికి పూల మాలలు వేసి ఉత్సవాలకు విచ్చేసిన వేలాది మంది లంబాడీ గిరిజన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవాలకు అతిథులుగా విచ్చేసిన మంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క, డా. ధనసరి అనసూయ సీతక్క, ఎంపీలు బలరాం నాయక్, అనిల్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బాలు నాయక్, విప్ రాంచందర్, ప్రజా ప్రతినిధులు రాందాస్ నాయక్, రవీందర్ నాయక్, కార్పొరేటర్ విజయారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తదితరులను గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ డా. ఎ. శరత్ ఆధ్వర్యంలో అధికారులు, లంబాడీ కళాకారుల బృందాలు కళా ప్రదర్శనలతో ఆహ్వానించారు. అందరూ సేవాలాల్ విగ్రహం ముందు నంగారాలను మోగించి, భోగ్ సమర్పించి పూలు అర్పించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచాయితీరాజ్ శాఖామాత్యులు డా. ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ సేవాలాల్ చరిత్రను భావితరాలకు అందించడమే ఆ మహానుభావునికి మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. గిరిజన సాంస్కృతిక మూలాలను కనీసం సందర్భోచితంగానైనా ప్రదర్శించి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గిరిజనులు తమ ఇళ్ళల్లోనైనా తమ తమ మాతృ భాషలను మాట్లాడుతూ తమ తమ అస్తిత్వాలను కాపాడుకోవాలన్నారు. గిరిజన సమాజ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో వక్తలు ప్రస్తావించినట్లుగా వచ్చే సంవత్సరం ఎల్బీ స్టేడియం వంటి విశాలమైన స్థలంలో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించే అంశం, భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్లో బంజారా భాషను చేర్చే అంశం ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళి సానుకూల నిర్ణయాలు తీసుకునేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా బంజారా గురువులు, బంజారా గాయని రోహిణి, క్రికెటర్ కావ్యశ్రీ, పర్వతారోహకులు మోతె రాందాస్, భూక్యా యశ్వంత్, ఎంబ్రాయిడరీ కళాకారుడు బని నవీన్ లను సన్మానించారు. కార్యక్రమానికి గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి డా.ఎ.శరత్ అధ్యక్షత వహించారు. గిరిజన తెగల జాతీయ సంఘం సభ్యులు శ్రీ హుస్సేన్ నాయక్, ట్రైకార్ చైర్మన్ శ్రీ బెల్లయ్య నాయక్, మాజీ ఎంపీ వి. హన్మంతరావు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బంజారా కళాకారులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, బంజారా సంఘాల సభ్యులు, వేలాది మంది ప్రజలు, విద్యార్థులు, గిరిజన సంక్షేమశాఖ అదనపు సంచాలకులు శ్రీ వి. సర్వేశ్వర్ రెడ్డి, టిసిఆర్ టీఐ సంచాలకులు డా.వి. సముజ్వల, చీఫ్ ఇంజనీర్ శ్రీ శంకర్, జీసీసీ జీఎం శ్రీ వి. సీతారామ్, ట్రైకార్ జీఎం శ్రీ శంకర్ రావు, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైందవ ధర్మాన్ని చాటి చెప్పిన ఆదర్శప్రాయుడు

- ఎన్సీఎస్టీ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్
- మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్
- నడిగడ్డ తండాలో సేవాలాల్ జయంతి వేడుకలు





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 15:** మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాలో బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నడిగడ్డ తండ బంజారా యూత్ అసోసియేషన్ సహకారంతో శనివారం నిర్వహించిన వేడుకల్లో నేషనల్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఉప్పలపాటి శ్రీకాంత్, బంజారా సంఘం నాయకులు డాక్టర్ రామ్ సింగ్, మోహన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల సంస్కృతి, ఆధ్యాత్మికతను బోధిస్తూ దేశమంతా సంచరిస్తూ హితబోధ చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. బంజారా సమాజాన్ని సేవాలాల్ మహారాజ్ ఏకం చేశారని, స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని హితోపదేశం చేశారని తెలిపారు. హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను వివరిస్తూ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ తండా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు అల్వర్ స్వామి నాయక్, తిరుపతి నాయక్, సీతారామ్ నాయక్, హనుమంతు నాయక్, దశరథ్ నాయక్, గోపి నాయక్, మోహన్ నాయక్, లక్పతి నాయక్, దేవా నాయక్, రెడ్యా నాయక్, యూత్ అధ్యక్షుడు దినేష్ నాయక్, సచిన్, శివ, లక్ష్మణ్, సాయి, శంకర్, పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసిన ప్రజలు

**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 15:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకల్లో, వివాహ వేడుకలు మరియు పలు జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. దుండిగల్ మున్సిపాలిటీ డిపోచంపల్లి 9వ వార్డు తాజా మాజీ



కౌన్సిలర్ మహేందర్ యాదవ్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్సీ గారిని మర్యాదపూర్వకంగా కలిసారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు



తెలియజేశారు

# మదనపల్లి వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి



**రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 15, నవభూమి–** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం మదనపల్లి వద్ద జాతీయ రహదారిపై గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం నాడు చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలియజేసిన వివరాల ప్రకారం మండలంలోని మదనపల్లి వద్ద జాతీయ రహదారి పైన గుర్తుతెలియని ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు అతని గమనించి చూడగా అతని వయస్సు 40 – 45 సంవత్సరాల గలవాడై ఎత్తు 5.4 చామనసాయ కలర్‌లో ముస్లిం వ్యక్తిగా ఉన్నట్లు గుర్తించారు. శంషాబాద్ నుండి షాద్నగర్ వైపు వెళ్లే మార్గంలో గుర్తుతెలియని వాహనం ఢీ అనడంతో తీవ్ర గాయాలపై అక్కడికక్కడే మృతి చెందినట్లు గుర్తించారు. ఇట్టి విషయమై స్థానికులు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# కనాజిగూడలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

## పాల్గొన్న కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్



**అల్వాల్ , నవభూమి ప్రతినిధి , ఫిబ్రవరి 15 :** వెంకటాపురం డివిజన్ కానజిగూడ లో జరిగిన మహారాజ్ సేవాలాల్ 286 జయంతి వేడుకల్లో సబితా అనిల్ కిషోర్ కార్పొరేటర్ హాజరయ్యారు కార్యక్రమంలో లంబాడా సోదరులు మున్య నాయక్ ,రాజు నాయక్ ,గోపాల్ నాయక్ . బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయకులు మోసిన్ ,జంధర్ .తాజుద్దీన్ .రాజు ,సురేష్ ,జనార్దన్ ,సురేష్ రెడ్డి ,గిరి తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : సొంటిరెడ్డి పునారెడ్డి



**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి 15:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని అందజేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పునారెడ్డి ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు లబ్ధిదారుడు తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ తనకి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు



# కంటోన్మెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుంది

- కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ


**కంటోన్మెంట్ ,నవభూమి ప్రతినిధి ,ఫిబ్రవరి 15 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ రావలసిన నిధులు మాకు ఇవ్వండి అంటే నిధులు ఇవ్వకుండా పనులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జన్యావుల రామకృష్ణ ఆరోపించారు .శనివారం మహేంద్ర హిల్స్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలపై మాట్లాడారు.వారు మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు కు రావాల్సిన నిధుల కోసం కోర్టు మెట్లెక్కితే తప్ప నిధులు రాని పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వంలో నెలకొందన్నారు. న్యాయంగా మాకు రావాల్సిన టీపీటీ ఛార్జ్ లపై కోర్టుకు వెళ్లితే అనేక వాయిదాల అనంతరం కోర్టు తీర్పును వెలువరించింది.
కంటోన్మెంట్ బోర్డు కు ఇవ్వాల్సిన 120 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని కోర్టు ఆదేశించిందని కోర్టు ఆదేశాలను బహిరంగ పర్చారు.కొంతమంది రోడ్డుమీద ఫ్యాషన్ షోలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని, ఫ్యాషన్ షోలు చేసినంత మాత్రాన నిధులు రావు, పనులు జరగవని, ప్రజల సమస్యలపై చిత్త శుద్ధి ఉండి, నిధులు తీసుకువచ్చే సత్తా ఉండాలన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే మమ్మల్ని కొబ్బరి కాయలు కొడుతున్నారని అంటున్నారు, అవును మాకు దమ్ముంది బిజెపి సాధించిన డబ్బులతో మేం కొబ్బరికాయలు కొడుతున్నాం పనులు చేపడుతున్నాం. ఒక్కటి కాదు రోజూ రెండు కొబ్బరికాయలు కొడతాం అభివృద్ధి చేస్తాం అది మా బిజెపి కమిట్మెంటని అన్నారు. ఎమ్మెల్యేని సూటిగా అడుగుతున్నాం మీరు అదనంగా ఎన్ని నిధులు తీసుకువచ్చారు, ఏం పోరాటం చేశారు మీకున్న కమిట్మెంట్ ఏంటని రామకృష్ణ ప్రశ్నించారు. మీ ముఖ్యమంత్రే సున్నా మీరొక గుండు సున్నా మీరా మాపై మాట్లాడేదని మాట్లాడేముందు ప్రజలకు మీరేం అభివృద్ధి




చేశారో చెప్పి అవగాహనతో మాట్లాడాలని హితవు పలికారు. గతంలోనే ఎమ్మెల్యేకి చెప్పాము ప్రత్యేక శిక్షణ తీసుకోవాలని, ఇప్పుడు మళ్ళీ చెప్తున్నాం మీరు మీ స్పీకర్ ద్వారా ముందు శిక్షణ తీసుకుండి ఆ తర్వాత అవగాహనతో మాట్లాడాలని సూచించారు. కేంద్రం ఇచ్చే నిధులకు డిఫెన్స్ నుండి వచ్చే నిధులకు తేడా తెలియని ఎమ్మెల్యే మాపై అవాకులు చెవాకులు పేల్చడమనేది హాస్యాస్పదంగా ఉందన్నారు. కంటోన్మెంట్ లో బిజెపి అభివృద్ధి పనులు చేస్తుంటే మీరు తట్టుకోలేక పోతున్నారని కానీ కావాలంటే నిధులు తీసుకురావడంలో దృష్టి పెట్టి అభివృద్ధి చేయడంలో మాతో పోటీ పడాలని తెలిపారు. మా కార్యకర్తలు, నాయకులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ విజయానంద్, కో కన్వీనర్ సతీష్, సీనియర్ నాయకుడు టోపీ శంకర్, ప్రశాంత్, అశోక్, వీరవర్ధన్, విజయ్, శంకర్, అజయ్ గౌడ్, మహిళా నాయకురాలు వైశాలిని, వార్డ్ అధ్యక్షులు సంతోష్, అరుణ్, పవన్, ప్రవీణ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపేట్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు

- ఆకాష్ లేఔట్‌లో ఖాళీ స్థలాలను కబ్జా చేసి, రిజిస్ట్రేషన్ చేసి, విక్రయిస్తూ,సొమ్ము చేసుకుంటున్న భూబకాసురులు
- పత్తాలేని కమిషనర్,టౌన్ ప్లానింగ్ అధికారులు
- ఆకాశ్ లేవుట్ కబ్జాలపై జిల్లా కలెక్టర్ పట్టించుకొని చర్యలు తీసుకోవాలి
- కబ్జాలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బీజేపీ నాయికలు అతీష్ బాయి, సోన్ హెచ్చరిక





**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 15:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలో కబ్జాల అడ్డగా మారింది. కమీషనర్ మారిన కబ్జాల పర్వం ఆగడం లేదని బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లంపేట ఆకాష్ లేఔట్ లో ఓపెన్ స్పేస్ కబ్జా పక్క లేఅవుట్ డాక్యుమెంట్తో రిజిస్ట్రేషన్ చేసి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తూ ఆకాశ లేఔట్ లో ఉన్న ఓపెన్ స్పేస్ భవిష్యత్తులో కాలనీ ప్రజలకు ఆట స్థలాల కోసం వాటర్ ట్యాంకుల కోసం ఇతర ఏదైనా ప్రజా అవసరాల కోసం వాడాల్సిన స్థలాన్ని స్థానిక రాజకీయ నాయకులు టౌన్ ప్లానింగ్ విభాగం అండదండలతో ఏదేచ్ఛగా కట్టడాలు జరుపుతున్నారు ఎన్నిసార్లు మున్సిపల్ సిబ్బంది కి టౌన్ ప్లానింగ్ అధికారి కి తెలియజేసిన చర్యలు లేకపోగా అక్రమార్కులకు సహకరిస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ దీనిపైన దృష్టి పెట్టి సంబంధిత అధికారులపై విచారణ జరిపించి అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజాముకంగా విజ్ఞప్తి చేస్తున్నాం లేనిచో ప్రజాక్షేత్రంలో పోరాటాలు చేసి ప్రజలకు అవసరమైన ఓపెన్ స్పేస్ స్థలాలను కాపాడడానికి మేము ముందుంటాం. ఒక ల్యాండ్ తో రిజిస్ట్రేషన్ చేసి ఒక ల్యాండ్లో నిర్మాణాలు జరుగుతుంటే టౌన్ ప్లానింగ్ విభాగం ఏం చేస్తున్నట్టు. ఒక గ్రామంలో రిజిస్ట్రేషన్ చేసి ఇంకొక గ్రామంలో కట్టడాలు జరపొచ్చా దానికి ఏం చట్టాలు పని చేయవా, ప్రభుత్వాధికారులు ప్రజలు కట్టిన పన్నుల ద్వారా జీతాలు పొంది చట్టాలను అమలు చేయనప్పుడు ప్రభుత్వ యంత్రాంగం ఉన్నట్టా లేనట్టా ప్రజల తరఫున అడుగుతున్నాం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సమాధానం చెప్పాలి? కబ్జాలను ఎవరు ప్రోత్సహిస్తున్నట్టు మీరు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు ఈ కబ్జాలని ఇప్పటికీ అయినా ఆపి అక్రమార్కుల పై చర్య పరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ మల్లంపేట శాఖ డిమాండ్ చేస్తోంది. ఇట్లు మేడ్చాలం అతీష్ బాబు సోను బీ జే వై ఎం జిల్లా కార్యదర్శి

# కేఎస్ఆర్ ఆశీస్సులు తీసుకున్న శివకుమార్

**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 15:(నవభూమి ప్రతినిధి)** ప్రగతి నగర్ 4వ డివిజన్ నివాసులు జి శివకుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. కె ఎస్ ఆర్ సాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేంద్ర కుమార్ యాదవ్, పవన్, యోగేందర్, సుబ్బు, చంద్రశేఖర్, వెంకట్రావు, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.



# లారీ ఓనర్లను పోలీసు వేధింపులకు నిరసనగా ధర్నా






**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి , ఫిబ్రవరి 15 :** అల్వాల్ ప్రాంతంలో ఎస్వోటీ పోలీసులు తమను వేధింపులకు గురి చేస్తున్నారని నిరసిస్తూ శనివారం లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు . విజయ్ గణపతి లారీ అసోసియేషన్ వారిచే అల్వాల్ పోలీస్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు ఇసుక లారీల వే బిల్లు చెల్లించిన్నప్పటికి( %బాబు%)ఎస్ ఓ టి అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు వారి ఇసుక లారీలను కూడా సీజ్ చేసి వ్యాపారమునకు ఆటంకం కలిగిస్తున్నారని పోలీసులకు విన్నవించు కున్నారు వారి బాధలను తొలగించి వ్యాపారం జరిగే విధంగా ఆదుకోవాలని పేర్కొన్నారు అధ్యక్షులు బలవంత రెడ్డి అల్వాల్ సీఐ రాహుల్ దేవుని కోరారు . ఈమెరకు బలవంత రెడ్డి ఆధ్వర్యంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల బృందం మెమొరండం సమర్పించారు .

# మెహదీపట్నం నుంచి నాంపల్లి వరకు ఉన్న రోడ్డు అస్తవ్యస్తం

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి-** మెహదీపట్నం నుంచి నాంపల్లి వరకు ఉన్న రోడ్డు అస్తవ్యస్తంగా తయారైంది పలుమార్లు కేబుల్ వర్క్ వారు రోడ్లు తవ్వి పూచకుండనే వదిలేసిన సంఘటనలు మనకు కనిపిస్తూ ఉంటాయి. మూడు నెలలుగా రోడ్డు మీద తవ్వి పక్కనే మట్టి పడవేసి పూడ్చుకుండానే దర్శనం ఇస్తాయి రోడ్లు మెహదీపట్నం చౌరస్తాలో మనం కనిపిస్తూ ఉన్న రోడ్డు దీని గురించి ఎమ్మెల్యే పట్టించుకోరు ఆ కాంట్రాక్టు పట్టించుకోరు ఈ రోడ్డు గురించి అందరికీ తెలిసినా అలాగే రోడ్డుపై వెళ్తూ ఉంటారు ద్విచక్రదారులు రోడ్డుపై వెళ్ళాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా కాంట్రాక్టర్ ని పిలిపించి రోడ్డు పనులు పూర్తి చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని పలువురు బస్తీవాసులు కోరుతున్నారు

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మధుతో కలిసి ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు బానోతు మదన్ లాల్,మెచ్చా నాగేశ్వరరావు,హరిప్రియ, సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్, లింగాల కమల్ రాజ్, గుండాల కృష్ణ (ఆర్జేసీ), బమ్మెర రాంమూర్తి,గుండ్లపల్లి శేషగిరిరావు,తక్కళ్లపల్లి శేఖర్,బెల్లం వేణు,పగడాల నరేందర్ తదితరులతో కలిసి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం పలికారు.పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు గాను ఎమ్మెల్సీ కవిత శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి ఖమ్మం దానవాయిగూడెం చేరుకోగా ఎంపీ రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మధు తదితర ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు “జై తెలంగాణ జైజై తెలంగాణ”,”వర్థిల్లాల్లి వర్థిల్లాల్లి కేసీఆర్ నాయకత్వం వర్థిల్లాలి”,”జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్” అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# అర్హులైన పేద, బలహీనవర్గాలకు, మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ, ఇళ్లు వెంటనే ఇవ్వాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 15:(నవభూమి ప్రతినిధి)** ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అర్హులైన పేద, బలహీనవర్గాలైన మున్సిపల్ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలనీ ఈ రోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం.డీ షాబీర్ అలీ కి వినతిపత్రంతో పాటు అర్హులైన మున్సిపల్ కార్మికుల లిస్టు ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎర్ర జెండా పేద, బలహీన వర్గాల వైపు ఉంటుందని కనుక ఏ ప్రభుత్వం అధికారంలో వున్న పేదలకు అన్యాయం చేస్తే ముందుగా ఉండేది ఎర్ర జెండానే అని గుర్తు చేశారు. గతంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లుల లిస్టులో అనేక అవకతవకలు వున్నాయి అని పేద ప్రజలకు కాకుండా పెద్ద భవనాలు వున్నా వారికే లిస్టులో పేరు వచ్చింది అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు అని అన్నారు. అలాగే డబుల్ బెదురూమ్లో కూడా అనేక అవకాతకాలు వున్నాయి. అని కనుక పేద ప్రజల అపోహలు తొలగించి వెంటనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలనీ, అలాగే నిజాంపేట్ మున్సిపల్లో ఒక గ్రూప్ లీడరును మార్చడం వల్ల అ గ్రూపులో పనిచేసే కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలు రావడం లేదు అని వారికీ వెంటనే జీతాలు వచ్చే విధంగా కమిషనర్ గారు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్కు గండికోటే అనుమతిలేని అక్రమ భవనాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని గతంలో పాలకవర్గానికి బయపడి కొంత వెనకడుగు వేసిన ఇప్పుడు వున్నా అధికారులకు పూర్తి అధికారం ఉంటుంది. కనుక వెంటనే అటి అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని, ఒక మంచి పనికి భారత కమ్యూనిస్ట్ పార్టీ బాచుపల్లి మండల పక్షాన పూర్తి మద్దతు ఇస్తాము అని లేని పక్షంలో పెద్ద ఎత్తున అర్హులైన పేద, బలహీన వర్గాలను సమీకరించి పోరాటం నిర్వహిస్తాము అని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

# అంతా నా ఇష్టం..? అంటున్న టౌన్ ప్లానింగ్ అధికారిణి

- రాత్రికి రాత్రి అక్రమ షెడ్లు నిర్మాణాలకు కేరాఫ్ దమ్మాయిగూడ మున్సిపల్
- అన్ని నేను చూసుకుంటానంటున్న..టౌన్ ప్లానింగ్ అధికారిణి
- అందినకాడికి ఇచ్చుకో.. ఇష్టమున్నట్లు కట్టుకో
- చేయి తడుపుతే చాలు అంతా సక్రమమే, ఇదీ దమ్మాయిగూడ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిణిని పని తీరు..?







**దమ్మాయిగూడ, ఫిబ్రవరి15, (నవభూమి న్యూస్):** కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి 7వ వార్డు ప్రగతినగర్ లో అక్రమ షెడ్లు నిర్మాణాలు.. అక్రమ నిర్మాణాలకు పెట్టింది పేరు దమ్మాయిగూడ మున్సిపల్ లోని టౌన్ ప్లానింగ్ అధికారిణిని తీరు అందిన కాడికి దండుకోవడమే ఆనవాయితీగా తమ విధులను నిర్వర్తించడం అందరికీ విదితమే..!? ఐతే వివరాల్లోకి వెళ్తే రాంపల్లి నుంచి కీసర కు వెళ్లే మెయిన్ రోడ్డులో రాత్రికి రాత్రి ఏకంగా షెడ్ అక్రమ నిర్మాణం, అలాగే ప్రగతినగర్ లోపల మరొక అక్రమ షెడ్లు నిర్మాణాలకు ఏలాంటి అనుమతి లేకుండా స్థానిక నాయకుల అండదండలతో టౌన్ ప్లానింగ్ అధికారిణి తన మంత్రదండంతో అక్రమ షెడ్లు నిర్మాణాలు జరుగుతున్నా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నరా.. లేక సెలవుల రోజుల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారా..? ఇదీ.. దమ్మాయిగూడ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిణిని తీరు.? అక్రమ నిర్మాణాలకు వంత పాడుతున్నారా.. లేక అక్రమాలకు ఆజ్యం పోస్తున్నారా.. ? (అందినకాడికి దండుకుంటున్నారు) అని స్థానిక ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ షెడ్లు నిర్మాణాలపై వెంటనే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించక తప్పదనీ స్థానిక ప్రజలు, నాయకులు హెచ్చరిస్తున్నారు

# ఘనంగా ముక్తేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్టాపన మహోత్సవాలు






**రాజేంద్రనగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 15,నవభూమి-** గండిపేట గండిమైసమ్మ ఆలయ ఆవరణలోని నూతనంగా నిర్మితమైన ముక్తేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్టాపన మహోత్సవాలు ఘనంగా ముగిసాయి. సుప్రభాత సేవలో ప్రారంభమైన కార్యక్రమాలు నవగ్రహాల ప్రతిష్ట, గణపతి, ముక్తేశ్వర స్వామి అమ్మవారి ప్రతిష్ట ,ధ్వజస్తంభ కార్యక్రమాన్ని ఆలయ నిర్మాణ దాత ప్రశాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధ్వజ స్తంభానికి ప్రత్యేక పూజలు చేసి వేద మంత్రోచ్చారణల మధ్య ఆవిష్కరించారు. శ్రీశైలం లోని మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న సమయంలో గండిమైసమ్మ ఆలయంలో ఉన్న శివాలయం శితిలావస్థకు చేరుకుందని , దాన్ని పునరుద్ధరించాలని సంకల్పం తీసుకున్నట్లు ప్రశాంత్ యాదవ్ ఈ సందర్భంగా తెలిపారు. కేవలం ఆరు నెలల లోపలే దేవాలయాన్ని పునర్నిర్మించడం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తలసాని శ్రీనివాస్ యాదవ్ తోకలశ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

# ఓల్డ్ ఆల్వాల్ శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్‌లో అన్నదానం కార్యక్రమం





**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 15 :** ఓల్డ్ ఆల్వాల్ ప్రతిష్టాత్మకమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శనివారం ఆలయం ఆవరణలో భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు కార్యక్రమంలో దేవాలయం వంశపారంపర్య చైర్మన్ సంజయ్ సేహంచర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అన్న దాన కార్యక్రమంలో పంపిణీ చేశారు

# బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి-** బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి పాల్గొన్నారు

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం మేము కొత్త కార్యక్రమం చేస్తున్నాం: శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ మాజీ చైర్మన్ సిడి చవాన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి-** వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం మేము కొత్త కార్యక్రమం చేస్తున్నామని శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ మాజీ చైర్మన్ సి డి చవా న్ చెప్పారు శనివారం నాడు సోమజ్ కూడా ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ శివ జయంతి ఫిబ్రవరి 19 సందర్భంగా మా సంస్థ చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నామని ఇందులో పాల్గొన్న ప్రతి సభ్యుడికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ వస్తుందని తెలిపారు జపాన్ దేశంలో శివాజీ విగ్రహం పెట్టడం జరుగుతుందని ఈ విగ్రహాన్ని చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ద్వారా జరుగుతుందని ఆయన చెప్పారు భారతదేశం అంతటా చత్రపతి శివాజీ విగ్రహాలను మా సమస్త నెలకొల్పడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు ఇందు ఫౌండేషన్ గొప్పతనాన్ని చాటుతున్నామని ఈ యాప్ లో అన్ని హిందూ సంస్థలకు సంబంధించిన వివరాలు ఉంటాయని ఉచితంగా ఎడ్యుకేషన్ ఇచ్చే స్కూల్స్ లిస్టు ఉచిత వైద్యం ఇచ్చే ఆస్పటల్ కి సంబంధించిన వివరాలు ఉంటాయని ఈ అప్లై ప్లే స్టోర్ డౌన్లోడ్ చేసుకుని హిందూ సంస్థలు అందిస్తున్న ఉచ్చ సౌకర్యాన్ని పొందాలని ఆయన కోరారు గత రెండు సంవత్సరాల నుంచి మేము క్యాంపెయిన్ చేస్తున్నామని శివాజీ జయంతి రోజుకి భారతదేశ అంత హాలిడే ఇచ్చి ఈరోజు హిందవి స్వరాజ్య అభిమానిగా అధికారిక శివా జయంతి జరపాలని గవర్నమెంట్ ను కోరుచున్నామని ఆయన తెలిపారు

# ట్యాంకుబండుపై ధర్మ భిక్షంగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

■ **సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 15:(నవభూమి ప్రతినిధి )** స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ సాయుధ పోరాట వీరుడు అమరుడు కామ్రేడ్ ధర్మ బిక్షంగౌడ్ 103 వ జయంతి సందర్భంగా నేడు జగద్గిరిగుట్టలో సిపిఐ కార్యాలయం ఎదురుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు చేసి జైలు జీవితం గడిపిన టువంటి మహానుభావుడు ధర్మ బిక్షం గౌడ్ గారిని అదేవిధంగా అనేక పర్యాయాలు శాసన సభసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా గెలుపొంది నల్గొండ ప్రజలకు తెలంగాణ ప్రజలకు అనేక సేవలు చేశారని వారికి మన జగద్గిరిగుట్ట ప్రాంతానికి అవినాభావ సంబంధం ఉండేదని రాష్ట్రంలో, ఈ ప్రాంతంలో జరిగిన భూ పోరాటాలలో అనేకసార్లు పాల్గొని ప్రజలకు వేలాది ఎకరాలను పంచడంలో ప్రముఖ పాత్ర వహించినటువంటి గొప్ప వ్యక్తి ధర్మభిక్షం గౌడ్ గారిని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కల్లుగీత కార్మికులకు ప్రత్యేక వ్యవస్థ ఉండాలని పోరాటం చేసి కల్లుగీత కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి కల్లుగీత సహకార సంఘాన్ని ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయించిన ఘనత ధర్మ బిక్షం గౌడ్ కి దక్కుతుందని అన్నారు. అలాంటి మహానుభావుడి విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన నిలకోల్పాలని అదేవిధంగా వారి జయంతి వర్ధంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఈ కార్యక్రమానికి శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ రావు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు రాములు, శాఖ సహాయ కార్యదర్శి రాజు పార్టీ నాయకులు ఇమామ్,నారాయణ,చంద్రయ్య,వెంకటేష్ రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పర్యటనను విజయవంతం చేయండి

■ **సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ పిలుపు**




**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 15:(నవభూమి ప్రతినిధి)** ఈనెల 20న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మేడ్చల్ జిల్లా కౌన్సిల్,కార్యవర్గ సమావేశాల సందర్భంగా వస్తున్నారని సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా నేడు గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో పిలుపునివ్వడం జరిగింది.

ఈ సమావేశానికి మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు మరియు కౌన్సిల్ సభ్యులు మండల కార్యదర్శులు పాల్గొని భవిష్యత్తులో పార్టీ నిర్మాణం పైన చర్చిస్తారని అదేవిధంగా ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి విధానాలు, ప్రజలకు ఎలా ఉపయోగపడుతున్నాయి, జిల్లావ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్నటు వంటి సమస్యలు కబ్జాకుగురవుతున్నటువంటి ప్రభుత్వ భూములు, చెరువులు వాటి పరిరక్షణ కొరకు ఏర్పడినటువంటి హైడ్రా పని తీరు పైన కూడా చర్చిస్తారని అన్నారు. జిల్లాతో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం చర్చలు ఉంటాయని కుదిరితే నియోజకవర్గంలో కబ్జాలకు గురవుతున్నటువంటి ప్రభుత్వ భూములను ప్రభుత్వ చెరువులను సందర్శిస్తారని, ముఖ్యంగా పరికిచెరువును గాజులరామారంలోఅన్యాక్రాంతమవుతున్నటువంటి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ భూములను సందర్శిస్తారని అదేవిధంగా ప్రభుత్వం కబ్జాదారులకు సహకరిస్తూ పేదవాళ్లు గుడిసె లేస్తే మాత్రం తొలగిస్తున్నారని రాబోవు రోజుల్లో గతంలో గుడిసెలు వేసుకున్నటువంటి పేదవాళ్ళందర్నీ సమీకరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే వేలాదిమంది ఇండ్లు లేని వాళ్లను సమీకరించి ఇక్కడి నుంచి పాదయాత్రగా హైకోర్టుకు వెళ్లి అక్కడే ప్రజలందరి తరఫున న్యాయమూర్తులకు ఇక్కడ జరుగుతున్నటువంటి కబ్జాలను తెలియజేస్తామని ఈ సందర్భంగా అనేక అంశాల పైన కూడా చర్చలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉజ్జిని హరినాథ్ రావు జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసయ్య శాఖ కార్యదర్శి యాకూబ్ నాయకులు కుమార్,పూర్ణచందర్ పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ట్రైనీ ఐపీఎస్‌లు







**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 15, (నవభూమి ప్రతినిధి) :** బాలానగర్ పోలీస్ స్టేషన్‌ను శిక్షణలో భాగంగా 2024 బ్యాచ్ ట్రైనీ ఐపీఎస్ లు శనివారం సందర్శించారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో స్వాగతం పలికి సహకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న పనులను, వివిధ కేసుల పనితీరును పరిశీలించారు. స్టేషన్ పరదిలో పలు అంశాలపై సీఐ నర్సింహా రాజును వారు అడిగి తెలుసుకున్నారు. కానిస్టేబుల్ నుంచి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ వరకు నిర్వర్తించే విధులను ఆయన ట్రైనీ ఐపీఎస్‌లకు వివరించారు. అంతేకాక ఎఫ్ఐఆర్ నమోదు, నిందితుల రిమాండ్, చార్జిషీట్ దాఖలు, కేసుల దర్యాప్తుతోపాటు విధుల్లో పాటించాల్సిన నియమ నిబంధనలపై బాలానగర్ సిఐ నర్సింహా రాజు వారికి సవివరంగా వివరించారు. వీరికి 2024 ట్రైనీ ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన శశాంత్ ఎన్.ఏం (కర్ణాటక), అభిషేక్ షిర్రా (రాజస్థాన్), హస్సన్ రియాజ్ (మల్దీవ్స్) లు పోలీస్ స్టేషను సందర్శించిన వారిలో ఉన్నారు. ఇందులో సిఐ నర్సింహా రాజు తో పాటు ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా, సరళ, ఏఎస్ఐలు ఆంజనేయులు, ప్రభాకర్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత,తాతా మధు తదితర ప్రముఖులతో కలిసి లక్కినేనికి పరామర్శ

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, నవభూమి ప్రతినిధి–** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు బానోతు మదన్ లాల్, హరిప్రియ నాయక్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్,లింగాల కమల్ రాజ్,గుండాల కృష్ణ (ఆర్జేసీ), బమ్మెర రాంమూర్తి, బెల్లం వేణు తదితరులతో కలసి ఖమ్మం జిల్లా కారాగారంలో ఉన్న పార్టీ ప్రముఖుడు లక్కినేని సురేందర్ ను పరామర్శించి తమ సంఘీభావం తెలిపారు.అధికార పార్టీ నాయకుల వత్తిళ్లకు పోలీసులు తలొగ్గి సురేందర్ పై అక్రమ కేసు బనాయించి జైలుకు పంపారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీలు కవిత,మధు, మాజీ ఎమ్మెల్యేలు మదన్ లాల్, హరిప్రియ, పార్టీ సీనియర్ నాయకులు రాజేందర్,కమల్ రాజ్,ఆర్జేసీ, రాంమూర్తి,వేణు తదితరులు జైలులో శనివారం సురేందర్ ను కలిసి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు, తమ సంఘీభావం ప్రకటించారు.అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో ఉండాలని పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీలు కవిత,మధు తదితర ప్రముఖులు సురేందర్ కు భరోసానిచ్చారు.

## అలి కోల్ తండా ప్రజల సంక్షేమమే నా లక్ష్యం

### మాజీ సర్పంచ్ కేతావత్ రాజు





**రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 14,నవభూమి–** అల్లికోల్ తండా అభివృద్దే నా ధ్యేయం తండలో ఉన్న ప్రజలందరి సంక్షేమమే నా లక్ష్యం అని అలికొలతండ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు అలికొల్ తండ మాజీ సర్పంచ్ కెతవత్ రాజు అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం అలికొల్ తండ గ్రామం నుండి మదనపల్లి వరకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు కోట్ల 60 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా అల్లికోల్ తండా మాజీ సర్పంచ్ రేణుక రాజు మాట్లాడుతూ తాండ అభివృద్ధి చేయాలని నా స్థాయశక్తుల ప్రయత్నిస్తూ ఉంటానని తండావాసులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడమే నా కృషి అన్నారు. గ్రామ అభివృద్ధి చేయడమే నా యొక్క లక్ష్యం అని అన్నారు. రోడ్డు నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి, ఉన్నత అధికారులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జూకల్ ఎంపిటిసి బుక్కు ప్రవీణ్, ఉపసర్పంచ్ కేమన్యు, రాంబాబు, పరమేష్, గణేష్ జె హెమ్లు జే పాండు ,మాజీ సర్పంచ్ జె.ఊమ్లా మాజీ ఎంపీటీసీ హరి , వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## శివయ్య పాడి పూజకు రావాలని ఎంపి ఈటల రాజేందర్, డాక్టర్ మల్లారెడ్డికి ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 15:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ 2 వార్డు లోనాగులూరు గ్రామంలో సోమవారం జరిగే శివయ్య పడిపూజ కు రావాలని ఎంపీ ఈటెల రాజేందర్ కి బిజెపి మాజీ రాష్ట్ర ఉపా అధ్యక్షులు మల్లారెడ్డి కి శివ స్వాములతో కలిసి ఆహ్వానం అందించడం జరిగింది

## ఉపాధ్యాయుల గౌరవానికి 'Tr.' అనే గౌరవ సూచిక

- డాక్టర్ లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి
- చైర్‌పర్సన్, లోటస్ లాప్‌పబ్లిక్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్
- జాతీయ సలహాదారు, పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి, రాష్ట్ర సలహాదారు

**హైదరాబాద్, ప్రతినిధి, ఫిబ్రవరి 14,నవభూమి–** 2025 సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తూ భవిష్యత్తు డాక్టర్లు, న్యాయమూర్తులు, సైనిక అధికారులు, నాయకులను తీర్చిదిద్దుతున్నారు. కానీ, డాక్టర్ల పేరుకు ముందు ', న్యాయమూర్తులకు ', సైనిక అధికారులకు ' వంటి గౌరవ సూచక పదాలు ఉంటే, వీరందరినీ తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు ప్రత్యేక గౌరవ సూచిక లేకపోవడం అన్యాయమేమి కాదు? ఉపాధ్యాయుల విశిష్టతను గుర్తించి అనే గౌరవ సూచికను వారి పేరుకు ముందు వాడే సమయం ఆసన్నమైంది. ఇది వారి అభివృద్ధికి, సమాజంలో వారి గౌరవాన్ని పెంచడానికి ఒక నూతన ఒరవడిగా మారాలి." ఎందుకు అవసరం?

విద్యా నిపుణులు, పాలకులు, సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులు ఉపాధ్యాయులకు కూడా ఇతర వృత్తులకు ఉన్నట్టుగా గౌరవ సూచిక ఉండాలని విశ్వసిస్తున్నారు. ఎందుకంటే:

డాక్టర్లు వైద్య సేవల ద్వారా ప్రాణాలను రక్షిస్తారు అందుకే
న్యాయమూర్తులు న్యాయాన్ని అమలు చేస్తారు అందుకే
సైనికులు దేశ రక్షణ చేస్తారు అందుకే

ఈ వృత్తులన్నింటిని తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు ఎందుకు ప్రత్యేక గౌరవ సూచిక ఉండకూడదు?

ని అధికారికంగా అంగీకరించాలి ఉపాధ్యాయ వృత్తికి గౌరవాన్ని తీసుకురావడానికి '.' ను అధికారికంగా ప్రవేశపెట్టాలి. దీనివల్ల:

ఉపాధ్యాయ వృత్తి ప్రతిష్ట మరింత పెరుగుతుంది
ఉపాధ్యాయులకు సమాజంలో మరింత గౌరవం లభిస్తుంది
విద్యా రంగంలో ఉన్న ప్రతిఒక్కరికీ ఒక గౌరవప్రదమైన గుర్తింపు ఏర్పడుతుంది
ప్రభుత్వ పాలకులు విద్యా సంస్థలకు విజ్ఞప్తి

రాష్ట్ర విద్యా బోర్డులు, యూనివర్సిటీలను.' అనే గౌరవ సూచికను అధికారికంగా అంగీకరించాల్సిందిగా కోరుతున్నాం.

ఫిన్లాండ్, సింగపూర్ వంటి దేశాల్లో ఉపాధ్యాయులకు గౌరవ సూచిక ఉంది. భారతదేశం కూడా ఈ మార్గంలో ముందడుగు వేయాలి.

పాఠశాల నిర్వాహకులు ఉపాధ్యాయ సంఘాలకు విజ్ఞప్తి అనే గౌరవ సూచికను పాఠశాలల అధికారిక పత్రాలు, సర్టిఫికెట్లు, ఉపాధ్యాయుల గుర్తింపు కార్డులలో ప్రవేశపెట్టాలి. ఉపాధ్యాయ సంఘాలు, విద్యా సంస్థలు దీనిని ప్రభుత్వ అధికారిక ఆమోదం కోసం పిటిషన్ చేయాలి.

మీడియా ప్రజల మద్దతు అవసరం
సామాజిక మాధ్యమాలలో హ్యాష్‌ట్యాగ్‌లతో ప్రచారం చేయండి.
ఉపాధ్యాయుల సేవలను మీడియా ద్వారా ప్రచారం చేసి, వారికి గౌరవ సూచిక లభించేలా చేయండి.
ఇప్పుడు చర్య తీసుకోవాల్సిన సమయం!

ఉపాధ్యాయులు ప్రపంచాన్ని తీర్చిదిద్దే మార్గదర్శకులు. వారి సేవలకు గౌరవం ఇవ్వడమే కాకుండా, పేరు ముందు 'Tr.' అనే గౌరవ సూచక పదాన్ని అధికారికంగా అంగీకరించడం సమాజ బాధ్యత.

## జెఎన్‌టియుహెచ్ చేపట్టిన క్యాంపస్ క్లీన్ కార్యక్రమం

- విజయవంతంగా నిర్వహించిన నాలుగో విడత కార్యక్రమం
- హాజరైన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, యూనివర్సిటీ రెక్టర్, రిజిస్ట్రార్, డైరెక్టర్లు
- విద్యార్థులకు క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడమే కార్యక్రమ ప్రధాన లక్ష్యం

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 14, (నవభూమి ప్రతినిధి) :** జె ఎన్ టి యు హెచ్ విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మకంగా క్యాంపస్ క్లీన్ కార్యక్రమం పేరుతో నిర్వహిస్తున్న నాలుగో విడత కార్యక్రమం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం విజయవంతంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు, యూనివర్సిటీ డైరెక్టర్లు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, బోధన, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని అన్నారు. అనంతరం ఆయా విభాగాల అధిపతులు, విద్యార్థులు క్యాంపస్ క్లీన్ డ్రైవ్ కార్యక్రమాన్ని వైస్ ఛాన్సలర్ బాలకృష్ణారెడ్డి మాతో కలిసి స్వయంగా పాల్గొనడం మాకు గొప్ప స్ఫూర్తినిచ్చిందని ఆయనను కొనియాడారు. ఇది కేవలం పరిశుభ్రతకు సంబంధించిన కార్యక్రమం మాత్రమే కాకుండా, క్రమశిక్షణతో పాటు బాధ్యతను కూడా గుర్తు చేసేదిగా మారిందన్నారు. మున్ముందు ఏదైనా కార్యక్రమాలు నిర్వహించినప్పుడు, పూర్తిస్థాయి బాధ్యత తో ముందుకు వచ్చి విజయవంతం చేసేలా కృషి చేస్తామన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి మా వంతు పాత్రను పూర్తి అంకితభావంతో నిర్వహిస్తామని వారు హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థుల ఉత్సాహాన్ని చూస్తూ, ఆయా విభాగాల అధిపతులను అధ్యాపకులను, విద్యార్థులను, సిబ్బందిని అభినందిస్తూ, మీ తాత్కాలిక ప్రయోజనాల కంటే, విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం మీరు చూపుతున్న నిబద్ధత నిజంగా ప్రశంసనీయమైనదని బాలకృష్ణారెడ్డి అభినందించారు.









# 58,59రెచ్చిపోతున్న భూబకాసురులు, పుట్టించుకోని అధికారులు

**కోట్ల రూపాయల ప్రభుత్వం భూమి మాయం**

**పేదలకు మొండి చెయ్యి**

**అక్రమ సక్రమ కట్టడాలను టౌన్ ప్లానింగ్ అధికారులు - రెవెన్యూ అధికారులు తేల్చాలి**

**ప్రభుత్వం భూములను కాపాడడంలో బిజెపి ముందు నడుస్తుంది**







**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 15:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన 58 , 59 జీవో పేదవారికి ప్రభుత్వ భూమిలో అక్రమ క్రమబద్ధీకరణకు ఉపయోగపడుతున్నట్లుగా ఉంది నిన్న క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా సర్వే నెంబర్ 191 లో ఉన్న గుట్ట చాటుగా గుట్టుగా ప్రభుత్వ భూమి మాయమవుతుంది ఇందులో అక్రమ కట్టడాలెన్నో సక్రమ కట్టడాలు ఎన్నో నెగ్గు తేల్చాల్సిన రెవెన్యూ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ భూమిని కాపాడడంలో కాషాయ దళం ప్రభుత్వ అధికారులకు ఎప్పుడు అండగా ఉంటుంది

# ఐపీవో ద్వారా రూ. 2 వేల కోట్లు సమీకరించేందుకు సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన ఇన్నోవేటివ్యూ ఇండియా లిమిటెడ్

**హైదరాబాద్ 15 ఫిబ్రవరి (నవభూమి):** భారతదేశవ్యాప్తంగా పరీక్షలు, ఎలక్షన్లు, భారీ కార్యక్రమాలు మొదలైన వాటికి ఆటోమేటెడ్ యాన్సిలరీ సెక్యూరిటీ, సర్వైలెన్స్ సొల్యూషన్స్ అందిస్తున్న టెక్ ఆధారిత కంపెని ఇన్నోవేటివ్యూ ఇండియా లిమిటెడ్ ( ఇన్నోవేటివ్ వ్యూ ఇండియా లిమిటెడ్) తమ ప్రతిపాదిత ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌కి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ని (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీవో కింద ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) మార్గంలో షేర్లను విక్రయించడం ద్వారా రూ. 2,000 కోట్ల వరకు సమీకరించాలని కంపెనీ భావిస్తోంది. ఇందుకోసం ఒక్కో షేరు ముఖ విలువ రూ. 5గా ఉంటుంది. దేశీయంగా ఎగ్జామినేషన్ ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ సొల్యూషన్స్ విభాగంలో 2024 ఆర్థిక సంవత్సరంలో ఆదాయంపరంగా 73.7 శాతం మార్కెట్ వాటాతో ఇన్నోవేటివ్యూ ఇండియా అతి పెద్ద కంపెనీగా నిలిచింది. 2024 ఆర్థిక సంవత్సరంలో ఎగ్జామినేషన్ సెక్యూరిటీ, సర్వైలెన్స్ పరిశ్రమలో కంపెనీ మార్కెట్ వాటా 69.07 శాతానికి పెరిగింది. (మూలం: %ఖీడూ% నివేదిక) డి ఎ యం క్యాపిటల్ అడ్వైజర్స్ లిమిటెడ్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్ లిమిటెడ్, జేఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ లిమిటెడ్, షనాన్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి

# ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా

- కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 15, (నవభూమి ప్రతినిధి) :**ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసానిస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజక వర్గం వివేక్ నగర్ లో నివాసం ఉండే గైక్వాడ్ లక్ష్మణ్ లివర్ ఇన్ఫెక్షన్ వలన అత్తాపూర్ లోని జోయి హాస్పిటల్ లో చేరి చికిత్స చేయించుకున్నారు. వారు కోలుకున్న తరువాత వారు కూకట్ పల్లి లోని కార్యాలయం లో సంప్రదించగా వారికి కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి దరఖాస్తు చేయించగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1,25,000 లు మంజూరు అయినవి. అట్టి చెక్కును గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయం లో గైక్వాడ్ లక్ష్మణ్ కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమన్నారు. గైక్వాడ్ లక్ష్మణ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, రమణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలు త్వరలో పరిష్కారం

- టీఆర్వికెఎస్ నాయకులకు ఎన్పీడీసీఎల్ సిఎండి స్పష్టమైన హామీ
- వివరాలందించిన టిఆర్వి కెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్





**పాల్వంచ ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:** ఎన్పీడీసీఎల్ లో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగుల, ఆర్టిజెన్స్, ఇతర కార్మికులు ఎదురుకుంటున్న పలు సమస్యల పై సిఎండి తో సుదీర్ఘంగా చర్చించలు జరిపిన దరిమీల సానుకూలంగా స్పందించిన అయన తగిన రితిలో నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు టిఆర్వి కెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ తెలిపారు. శనివారం హైదరాబాద్ లోని సిఎండి ఛాంబర్ లో టిఆర్వికెఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీ కోడూరి ప్రకాష్, రాష్ట్ర అధ్యక్షులు, కేవీ జాన్సన్ ల ఆధ్వర్యంలో ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ని కలువటం జరిగిందన్నారు. ఈ సందర్బంగా అయన ఈపిఎఫ్ టూ జిపిఎఫ్ సమస్య దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్నందున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ, విద్యుత్ శక్తి శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి అతి త్వరలో తీసుకుని వెళ్లి పరిష్కారం చేయుటకు ప్రయత్నం చేస్తానని, అదే విదంగా ఆర్టిజన్స్ కన్వర్షన్ గ్రేడ్ చేంజ్ ఆర్టిజెన్స్ కన్వర్షన్ కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో టి జి ట్రాన్స్కో తో చర్చించి వారికి న్యాయం చేసేందుకు ప్రయత్నం చేస్తామని ముందుగా లేబర్ కమిషనర్ వద్ద జరిగిన ఒప్పందంలో భాగంగా అతి త్వరలో ఆర్టిజన్స్ అందరికీ గ్రేడ్ చేంజ్ చేయటానికి తగు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదే విదంగా కలెక్షన్ ఏజెంట్స్, (బిల్ కలక్టర్స్) ఎస్ పి ఎం వర్కర్స్ 2025 ఏప్రిల్ నెల నుండి జీతాలు పెంచెందుకు తగిన నిర్ణయాలు తీసుకుంటామని, స్పాట్ బిల్లర్స్ జీతాలు పెంచడంతో పాటు ప్రస్తుతం 15 రోజుల పని దినాలు మాత్రమే ఉన్నందున, 30 రోజుల పని దినాలుగా చేయుటకు నిర్ణయం తీసుకుంటామని, అన్ మ్యాన్డ్ వర్కర్స్ ను అతి త్వరలోఎన్పీడీసీఎల్ లో జేఎల్ఎం గా రిక్రూట్మెంట్ చేయబోతున్నామని,,అట్టి రిక్రూట్ మెంట్ లో అన్ మ్యాండ్ కార్మికులకు వెయిటేజీ మార్కులు ఇచ్చి వారికి కూడ న్యాయం చేస్తామని, ఎన్పీడీసీఎల్ లో సెక్యూరిటీ గార్డ్స్ గా పని చేస్తున్న వారికి ప్రస్తుతం అన్ స్కిల్డ్ వేతనం ఇస్తున్నామని, 2025 ఏప్రిల్ నుండి సెమీస్కిల్డ్ వేతనాలు ఇస్తామని, ఎన్పీడీసీఎల్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఐడి కార్డ్స్ ను అతి త్వరలో అందజేస్తామని హామీ ఇచ్చినట్లు రమేష్ తెలిపారు. అదే విదంగా రియంబర్స్ మెంట్ పై కూడ త్వరలో టీజీ ట్రాన్స్కో తో సంప్రదించి నిర్ణయాలు తీసుకుంటామని, తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పని చేయుచున్న ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కొరకు సంస్థ ఆధ్వర్యంలోనే హైదరాబాదులో ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించవలసిందిగా కోరగా దీనిపై టీజీ ట్రాన్స్కో వారితో సంప్రదించి ఒక నిర్ణయం తీసుకుంటామని, విధి నిర్వహణలో ఉద్యోగి ప్రమాదవశాత్తు మరణిస్తే ఎస్బిఐ లో ఉద్యోగి సాలరీ అకౌంట్ ఉన్న ఎడల కోటి రూపాయలు ఇన్సూరెన్స్ వర్తించేటట్లు కోరగా ఎస్ బి ఐ వారితో చర్చలు తుదిదశకు చేరుకున్నాయని, వారితో మౌనిక ఎం ఓయు చేస్తామని, అతి త్వరలో ఈ పాలసీని అందరికీ వర్తింప చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎన్పీడీసీఎల్ లో పనిచేస్తున్న అన్ మ్యాండ్ కార్మికులకు ఇన్స్యూరెన్స్ (టర్మ్ పాలసీ ) విధి నిర్వహణలో ప్రమాద వశాత్తు అన్ మ్యాన్డ్ కార్మికులు మరణిస్తే హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ద్వారా మరణించిన వారి కుటుంబ సభ్యులకు 30 లక్షలు అందచేస్తామని, ఎన్పీడీసీఎల్ లో పనిచేయుచున్న ఉద్యోగి చనిపోతే అతని కుటుంబానికి కోటి రూపాయలు అందజేసే విధంగా ఒక టర్మ్ పాలసీ తీసుకు రావలసిందిగా తాము కోరగా, అందుకోసం నాలుగు ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చలు జరుపుతున్నామని, అతి త్వరలో ఒక నిర్ణయం తీసుకొనున్నాట్లు స్పష్టమైన హామీ ఇచ్చారాని, అదే విదంగా ఎన్పీడీసీఎల్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు మొదటి తేదీన జీతాలు చెల్లించాలని లేని యడల, ఆర్టిజన్స్, ఓ అండ్ ఎం కార్మికులతో పాటు జెఏఓ క్యాడర్ వరకు ఒకే సారి చెల్లించాలని కోరగా దీని పై టీజీ ట్రాన్స్కోతో సంప్రదించినిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో టీఆర్వికెఎస్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్పిడీసీల్ కంపెనీ కార్యదర్శి కరెంటు రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టీజీ ట్రాన్స్కు కంపెనీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మునిందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్ర పాల్, ఎన్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్ష, కార్యదర్శులు అజీజ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నట్లు చారుగుండ్ల తెలిపారు.

# కార్మికుల సమస్యలపై జెన్కో థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్యను కలిసిన టీఇఇ 1104 నాయకులు

**పాల్వంచ ఫిబ్రవరి 15 నవభూమి ప్రతినిధి:** టీఇఇ 1104 యూనియన్ జెన్కో అధ్యక్షులు కేశబోయిన కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం జెన్కో థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కార్మికుల సమస్యల పై ఆయనతో చర్చించారు. లాంగ్ పెండింగ్ సమస్య గా ఉన్న ఈపీఎఫ్ టు జిపిఎఫ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఏడవ దశ పీఎల్ఎఫ్ కల్పించాలని, కేటీపీఎస్ పాత ప్లాంట్ లో 800 మెగా పవర్ ప్లాంట్ నిర్మించాలని కోరడం జరిగినదన్నారు. అదే విదంగా ఒకే క్యాడర్లో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు కొత్త శాంక్షన్ పోస్టు ఏర్పాటు చేసి, ప్రమోషన్ కల్పించాలని కోరడం జరిగిందన్నారు.

## సామాజిక ఆర్థిక విద్య ఉపాధి కుల సర్వే ప్రజెంటేషన్‌లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి







**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 14:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగనన ఆర్థిక విద్య ఉపాధి మరియు కుల గణనా సర్వే లో భాగంగా గాంధీభవన్ లో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో ముఖ్య అతిథులుగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులు రాష్ట్ర మంత్రి వర్గం ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీ లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేషన్ చైర్మన్లు లతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గారు పాల్గొన్నారు

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సామాజిక సమానత్వం సేవాభవనకు ప్రతీక : ఎమెల్యే కె.పి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 15:(నవభూమి ప్రతినిధి)** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగాదుండిగల్ మున్సిపాలిటీ తండా-2 గ్రామంలో జరిగిన జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "సేవాలాల్ మహారాజ్ జీవిత సందేశాలు సమాజానికి మార్గదర్శకంగా ఉంటాయని, ఆయన బోధనలు ఆదివాసీ, గిరిజన సమాజ అభ్యున్నతికి తోడ్పడటమే కాకుండా,సమానత్వానికిప్రాధాన్యతనిచ్చాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభిపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, సాయి యాదవ్, నాయకులు, విష్ణువర్ధన్ రెడ్డి, మోహన్ నాయక్, ప్రవీణ్ నాయక్, ప్రేమ్ సింగ్, అమర్ సింగ్, నగేష్, ఆకుల భాస్కర్, దశరథ్, హనుమంత్ రెడ్డి, మహిళా నాయకురాళ్ళు పడాల మనోజ, శాంత బాయ్ మరియు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవంలో పాల్గొన్న :మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 15:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి జాతర బ్రహ్మోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వేద పండితుల మధ్య స్వామి వారి ఆశీస్సులు పొందారుఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరారు. దైవ సన్నిధిలో భక్త జనాలు అధికంగా ఉండడం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఠాకూర్ రాజేందర్ సింగ్,ఉపాధ్యక్షులు గోనె బల్వంత రెడ్డి,కూన రాంచందర్ గౌడ్,జనరల్ సెక్రెటరీ నల్ల లింగంగౌడ్,జాయింట్ సెక్రెటరీ కారింగుల శివరాజ్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకటేష్, జయశంకర్ గౌడ్,ట్రీజరర్ కూన శ్రీరాములు గౌడ్,సభ్యులు ప్రతాప్ యాదవ్, రామచంద్ర ముదిరాజ్, శ్రీరాములు,కృష్ణ స్వామి, శ్రీనివాస్, బలరాం,భక్తులతో గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## మల్లిఖార్జున స్వామి ఆలయంలో పూజలు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 15:(నవభూమి ప్రతినిధి)** గాజులు రామాపురం మెట్టు కాని గూడెం, రాజీవ్ గాంధీనగర్ మల్లిఖార్జున స్వామి ఆలయంలో శనివారం పూజలు ప్రారంభమయ్యాయి,గంగ పూజ, పుట్టపూజ,లందు పూజ తదితర పూజలు జరిగాయి.



**దుండిగల్ మున్సిపాలిటీ 2, నాగులూరు గ్రామంలో సోమవారం జరిగే శివయ్య పడిపూజకు రావాలని ఎంపీ ఈటెల రాజేందర్‌కి బిజెపి మాజీ రాష్ట్ర ఉపా అధ్యక్షులు మల్లారెడ్డికి శివ స్వాములతో కలిసి ఆహ్వానం అందించడం జరిగింది**

## ప్రజలకు సౌకర్యార్థంగా కీసర గుట్టకు ప్రత్యేక బస్సులు

- **రీజినల్ మేనేజర్ ఇన్చార్జ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్**




**కీసర,ఫిబ్రవరి15,(నవభూమి న్యూస్):** మహాశివరాత్రి సందర్భంగా కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు రీజినల్ మేనేజర్ ఇన్చార్జ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్



రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కీసరగుట్టలో ఉన్న బస్ స్టేషన్ ను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ భీమ్ రెడ్డి చౌహన్, డిఫో మేనేజర్లు మహేష్ కుమార్, కవిత శ్రీనివాస్, కలసి కీసరగుట్ట బస్ స్టేషన్ లో ఏర్పాటు చేయవలసిన ప్రయాణికుల సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రయాణికుల కోసం బస్ స్టేషన్ లో సౌకర్యాల గురించి అన్ని ఏర్పాట్లను చేయాలని, అలాగే తాగునీటి వసతి, టాయిలెట్స్, పరిశుభ్రత, ప్రజలకు కావాల్సిన అన్ని బస్సులు అందుబాటులో ఉంచుటకు ప్రణాళికలు సిద్ధం చేశారు